# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




నిందితురాలి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

## అత్తను హతమార్చిన కోడలు

**ఎవరికి అనుమానం రాకుండా అంత్యక్రియలకు ఏర్పాటు**

**వనపర్తి క్రైమ్, అక్టోబరు 6 ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో నేరాలు పలు విధాలుగా చేయబడుతున్నవి అలాంటి వాటిలో ఒకటైన అత్తను హతమార్చిన కోడలు ఘటన వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. డిఎస్పి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో నిందితురాలైన దొడ్డి బొగురమ్మ తన అత్త దొడ్డి ఎల్లమ్మను రోజువారీ ఖర్చులకు కోడలిని పదేపదే డబ్బులు అడుగుతూ విసిగిస్తుందనే నెపంతో ఇంటి చుట్టుపక్కల ఎవరు లేని సమయంలో చేతి కర్రతో కోడలు దొడ్డి బొగురమ్మ దాడి చేసి ఇంట్లో ఉన్న ఇనుప పెంకుతో బలంగా తన అత్త తలపై కొట్టింది. స్పృహ కోల్పోయిన అత్త మంచంపై విగత జీవిగా పడిపోయింది. ఎల్లమ్మ చనిపోయిందని నిర్ధారించుకొని ఈ విషయం ఎవరికీ తెలియకుండా మృతురాలి ఒంటిపై ఉన్న రక్తపు మరకలను శుభ్రం చేసి బంధువులకు కుటుంబ సభ్యులకు అత్త ఎల్లమ్మ సహజంగా మరణించిందని నమ్మ పలికింది. ఆదివారం అంత్యక్రియలకు ఏర్పాటు చేస్తున్న క్రమంలో మృతురాలి కుమార్తెలు తమ తల్లి ఒంటిపై రక్తపు మరకలు గాయాలను చూసి అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా అత్తను తానే హత్య చేశానని ఒప్పుకున్నట్లు వెంకటేశ్వరరావు వెల్లడించారు. హత్య కేసును 24 గంటల్లో కేసును చేదించిన సీఐ కృష్ణయ్య, రేవల్లి ఎస్ఐ రజిత, పోలీస్ సిబ్బంది ఆంజనేయులు రామకృష్ణ, మౌలన్నను డిఎస్పీ అభినందించారు.



పట్టుబడ్డ నిందితులతో ఎస్సై యుగంధర్‌రెడ్డి

## గంజాయి పట్టివేత

**ఎస్సై యుగంధర్ రెడ్డి**

**పెబ్బేరు, అక్టోబరు 6 ప్రభాతవార్త :** పెబ్బేరు ఆర్టీసీ బస్టాండ్ సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఎస్సై యుగంధర్ రెడ్డి నమ్మదగిన సమాచారం మేరకు వారి సిబ్బందితో బస్టాండ్‌కు చేరుకొనిపై అధికారు లకు సమాచారం ఇచ్చి హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బస్సులో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని అనుమానాస్పదంగా పట్టుకుని విచారించారు. అతని దగ్గర ఉన్న గంజాయిని తూకం వేయగా 4 కేజీల గంజాయి దీని విలువ సుమారు రూ.40 నుంచి 50 వేల మధ్య ఉంటుందన్నారు. మల్లేష్ (25) బెంగళూరు ప్రాంతానికి చెందిన వ్యక్తిగా, అతని స్నేహితుడు దిలీప్, కాళీ ఇద్దరు కలిసి హైదరాబాద్ ప్రాంతానికి చెందిన మోహన్, అర్జున్ అనే వ్యక్తుల దగ్గర ఒరిస్సాలో గంజాయిని కొని బెంగళూరుకు తీసుకువెళ్లి కస్టమర్లకు ఎక్కువ రేటుకు అమ్ముకొని జీవిస్తుంటారని తెలియజేశారు. సోమవారం మధ్యాహ్నం వచ్చిన సమాచారం మేరకు పెబ్బేర్ ఆర్టిసి బస్టాండులో ఇద్దరు వ్యక్తులను విచారించగా నాలుగు కేజీల గంజాయి పట్టుబడిందని వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశామని తెలియజేశారు.

## హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం

**అలంపూర్ అక్టోబర్ 6, ప్రభాతవార్త:** సినిమా హీరో విజయ దేవరకొండ కారుకు ఉండవెల్లి ఎన్‌హెచ్ 44 సమీపంలో ప్రమాదం జరిగింది. హైవే పై వెళుతున్న బులోరా వాహనం ఒక్కసారిగా కుడివైపు మల్లడంతో వెనుకాల వస్తున్న విజయ దేవరకొండ లెక్సస్ మోడల్ కారు బులోరా వాహనాన్ని డి కొట్టింది. ఈ ప్రమాదంలో కారు లో ప్రయాణిస్తున్న విజయ దేవరకొండకు, అతని ఫ్యామిలీ కి ఎలాంటి గాయాలు కాలేదు. విచారణ నిమిత్తం కారును వదిలి వేరే వాహనంలో హైదరాబాదు కు వెళ్ళారు. పుట్టపర్తికి వెళ్లి తిరిగి వస్తుండగా జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి హైవే సమీపంలో ప్రమాదం చోటుచేసుకున్నది.



ప్రమాదంలో దెబ్బతిన్న కారు



## పంచాయతీ కార్యదర్శికి రూ. 8వేల ఫైన్

**గండీడ్ అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకుండా రావి చెట్టు నరికి వేయడంతో పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ రాఘవేందర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గండీడ్ మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలోనీ శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్ద రావి చెట్టుని గోవింద్ పల్లి తాండ పంచాయతీ కార్యదర్శి రవీందర్, గాదిర్యాల్ గ్రామానికి చెందిన ఈశ్వరయ్య చేత ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకుండా నరికి వేయించారు. చెట్టును నరికినందుకుగాను కార్యదర్శిపై, ఈశ్వరయ్యపై ఫారెస్ట్ చట్టం సెక్షన్ 29 కింద ఉన్నత అధికారులకు నివేదిక పంపించగా చట్ట ప్రకారం పంచాయతీ కార్యదర్శికి రూ.8 వేల జరిమాన విధించామని తెలిపారు.





## కోనేరులో పడి యువకుడు గల్లంతు

- జడ్చర్ల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘటన
- గాలింపు చర్యలు చేపట్టిన ఎన్‌డీఆర్ఎఫ్



గాలింపు చర్యలు చేపట్టిన ప్రత్యేక బృందం

3

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల కర్తవ్యం

**ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకీ**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు6, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ డి. జానకి జిల్లా నలుమూలల నుండి వచ్చిన పౌరులను కలిసారు. ఈ సందర్భంగా మొత్తం 10 వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి పిర్యాదును శ్రద్ధగా విని సంబంధిత విభాగాల అధికారులకు ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరి ష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రతి సమస్యను గౌరవప్రదంగా విని తక్షణ చర్యలు తీసుకుంటామని, త్వరితగతిన న్యాయం జరగేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, పారదర్శకతతో సేవలు అందించడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని తెలిపారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ భరోసా నిస్తుంది అని ఎస్పీ హామీ ఇచ్చారు.

## సమరానికి సమాయత్తం

**స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ ఫోకస్**



- నాయకులు,కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్న నేతలు
- మండలాల వారీగా సమావేశాలు..
- గెలుపే లక్ష్యంగా వ్యూహాలు

**మహబూబ్నగర్ బ్యూరో, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికలకు బి ఆర్ ఎస్ అధిష్టానం రంగాన్ని సిద్ధం చేస్తున్నది. ఈ మేరకు ఇప్పటికే గులాబీ బాస్ మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ఇందులో భాగంగా జిల్లాల్లో మండలాల వారీగా కార్యకర్తలు నాయకులు ముఖ్య పార్టీ శ్రేణులతో సమావేశాలను నిర్వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో 12 మంది కాంగ్రెస్ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందగా గద్వాల, అలంపూర్ లో మాత్రం బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. తదనంతరం గద్వాల ఎమ్మెల్యే బండ్ల సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఉమ్మడి జిల్లాలో పార్టీకి ఒక్కరే బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నారు. దీంతోపాటు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి విజయకేతనం ఎగరవేయడంతో బి.ఆర్.ఎస్ బలంగా ఉందని మరోసారి రుజువైంది. ఈ క్రమంలో ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైన వేళ కాంగ్రెస్ పార్టీ పథకాల అమలులో విఫలమైందని ఎన్నికల ప్రచారంలోకి వెళ్లాలని బిఆర్ఎస్‌కే భవిష్యత్తు ఉంటుందని, స్థానిక ఎన్నికల్లో సైతం మరోసారి జయకేతనం ఎగురవేస్తుందని కార్యకర్తల్లో నాయకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నారు.

**బాకీ కార్డు తో ఫోకస్..**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీల అమలుకు సంబంధించి బి ఆర్ ఎస్ నేతలు ఫోకస్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడ ఏ పథకాలు అమలయ్యాయి ఎక్కడ జరగలేదు అని ఆరా తీస్తున్నారు. పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం అయిందని ఈ విషయాన్ని పల్లె నా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని చెబుతున్నారు. బి ఆర్ ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి చేపట్టిన పథకాలను వివరిస్తూ, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న పథకాలను సమీక్షిస్తూ రైతులకు వివరించాలని చెబుతున్నారు.



**జడ్చర్ల నియోజకవర్గంలో..**

జడ్చర్ల నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సంబంధించి మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలుస్తుంది. సోమవారం జడ్చర్ల నియోజకవర్గం లోని మూడు మండలాల నాయకులు కార్యకర్తలు ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అవలంబించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ప్రభుత్వాల ను శాసించేది ఎంపిటిసిలు జడ్పిటిసిలు సర్పంచులేనని స్థానికంగా పార్టీ మరింత బలపడాలని సూచించారు. బి ఆర్ ఎస్ నాయకులు స్థానిక ఎన్నికలకు సిద్ధమైన వేళ ప్రజా తీర్పు ఎటువైపు ఉండనుందో చూడాలంటే మరికొన్ని రోజులు వేచి ఉండాల్సిందే..



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో దిశానిర్దేశం చేస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

## జ్వరం వచ్చిందని వెళ్తే ప్రాణం పోయింది..

- ఆర్ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యం ?
- కుటుంబ సభ్యుల ఆందోళన
- జడ్చర్ల మండలం కుర్వపల్లిలో ఘటన



**జడ్చర్ల, అక్టోబరు6, ప్రభాతవార్త:** జ్వరం వచ్చిందని ఆర్ఎంపీ వద్దకు వెళ్తే ఆర్ఎంపీ ఇచ్చిన ఇంజెక్షన్ వికటించి తీవ్ర అస్వస్థతకు గురై మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో బాలుడు మృతి చెందిన ఘటన జడ్చర్ల మండలంలో చోటుచేసుకున్నది. స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జడ్చర్ల మండలంలోని కుర్వపల్లి గ్రామానికి చెందిన కురుమయ్య మాధవి దంపతులకు చెందిన చిన్న కుమారుడు భూపని వరుణ్ తేజ్ (11) కు జ్వరం రావడంతో కోడ్గల్ గ్రామంలో సాయిక్లినిక్ నిర్వాహకుడు ఆర్ఎంపీ శ్రీశైలం వద్దకు గా తీసుకెళ్లగా ఆదివారం సాయంత్రం తీసుకువెళ్లగా వరుణ్ తేజ్‌ను పరిశీలించిన ఆర్ఎంపీ డాక్టర్ బాలుడి నరానికి ఇంజక్షన్ ఇచ్చాడు. ఇక ఇంజక్షన్ ఇచ్చిన గంట తర్వాత తల్లిదండ్రులు బాలుడిని ఇంటికి తీసుకెళ్లారు. అయితే ఇంటికెళ్లిన కాసేపటికి బాలుడు మతిస్థిమితం లేనట్లు మాట్లాడటం మొదలు పెట్టాడని, వింత చేష్టలు చేస్తుండడంతో వెంటనే సదరు ఆర్ఎంపికి తల్లిదండ్రులు ఫోన్ చేయగా ఇంటికి వచ్చి మరో ఇంజక్షన్ ఇచ్చాడు. అయినా కూడా ఏమాత్రం ఫలితం లేక పోవడంతో జడ్చర్ల ఆసుపత్రి తీసుకురాగా బాలుడికి ఇంజెక్షన్ వికటించిందని దీంతో బ్రెయిన్ ఎఫెక్ట్ అయిందని వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు -మిగతా3లో..

## అప్పు చెల్లించాలని ఫైనాన్స్ ఏజెంట్ల హుకుం

**ఇంటిని జప్తు చేస్తామని హెచ్చరిక**

**బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య**



**జడ్చర్ల, (నవాబ్‌పేట) అక్టోబరు 6 ప్రభాతవార్త :** బొలెరో వాహనానికి ఇచ్చిన ఫైనాన్సు తీర్చలేక వారు పెట్టిన ఇబ్బందులతో అప్పుల బాధతో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. దొడ్డిపల్లి గ్రామానికి చెందిన సంపంగి శివకుమార్ (20) తన ఇంటిలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన సంపంగి పద్మమ్మకు విష్ణు, శివకుమార్ ఇద్దరు కుమారులు. శివకుమార్ తన తల్లి పద్మమ్మ పేర మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ఆటో ఫైనాన్స్ కంపెనీలో అప్పు తీసుకుని ఓ బొలెరో వాహనం కొనుగోలు చేసి దానిపై డ్రైవర్‌గా పనిచేస్తూ ఊరిలో ఒంటరిగా జీవించేవాడు. కాగా పెద్ద కుమారుడు విష్ణు తన తల్లి పద్మమ్మ, భార్య పిల్లలను కొంత కాలం క్రితం వెంట తీసుకుని వెళ్లి షాద్ నగర్ లో కూలి పనులు చేసుకుంటూ అక్కడే నివాసం ఉంటున్నాడు. అప్పుల భారం ఎక్కువ కావడం, ఇటీవల బొలెరో వాహనానికి అప్పు ఇచ్చిన -మిగతా3లో..

# హద్దు మీరితే కఠిన చర్యలు

- ర్యాగింగ్,భయపెట్టడం, అవమానించడం నిషేధం
- భవిష్యత్ వైద్యులు బాధ్యతతో నడుచుకోవాలి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి
- ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం





**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు6, ప్రభాతవార్త:** ర్యాగింగ్ చేయడం ఒక తీవ్రమైన నేరం.. ఇలాంటి చర్యలు విద్యాభవిష్యత్తు మీద చెడు మచ్చ వేస్తాయని, ఒకవేళ మితిమీరిన ప్రవర్తన ఎదురైనట్లయితే వెంటనే 100 నంబర్‌కి లేదా కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ సూచించారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కొత్తగా చేరిన ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం నిర్వహించిన ఓరియెంటేషన్, యాంటీ ర్యాగింగ్, మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. రేపటి సమాజానికి సేవ చేయబోయే వైద్యులు, ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహ వాతావరణం, అలవాట్లపై ఎప్పటికప్పుడు దృష్టి ఉంచాలన్నారు. మగ విద్యార్థులు బైక్ పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. యువతలో మాదకద్రవ్యాల వాడకం ప్రమాదకరం – ఒక తప్పు నిర్ణయం జీవితాన్ని చీకటిలోకి నెడుతుంది. ర్యాగింగ్ లేదా డ్రగ్స్ వంటి నేరాలకు దూరంగా ఉండి, మీ లక్ష్యాల వైపు దృఢనిశ్చయంతో సాగండి" అని సూచించారు. ఎస్పీ సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో జూనియర్లను ప్రోత్సహించాలని, భయపెట్టడం, అవమానించడం, హింసించడం వంటి చర్యలు పూర్తిగా నిషేధించబడ్డాయని హెచ్చరించారు. అలాగే ఎస్పీ విద్యార్థుల భద్రత కోసం పోలీస్ శాఖ, షీ టీమ్, ఏహెచ్‌టీయూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్మయి, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌చార్జ్ రాఘవేందర్, కాలేజీ ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు, షీ టీమ్, కళాబృంద సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు కమీషన్ అందక అవస్థలు

**భారంగా రేషన్ షాపులు నిర్వహణ.. ఆవేదన వ్యక్తం చేస్తున్న డీలర్లు**

**ధన్వాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త :** రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్లకు గత ఆరు నెలలుగా ప్రభుత్వం కమిషన్ డబ్బులు ఇవ్వకపోవడంతో రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ పూట కమిషన్ వస్తుందని ఆశతో ఎదురు చూశారు. కానీ కమిషన్ రాలేదని ప్రభుత్వంపై మండిపడుతున్నారు. నారాయణపేట జిల్లాలో 302 రేషన్ దుకాణాలున్నాయి. వీటిపరిధిలో 16,581 రేషన్ కార్డుదారులున్నాయి. ఈ కార్డులకు బియ్యం పంపిణీ చేసినందుకు డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం కిలోకు 95 పైసలు, కేంద్ర ప్రభుత్వం 45 పైసల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం 6 నెలలకు సంబంధించిన కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదు. జిల్లా రేషన్ డీలర్లకు కోటిపైగా బకాయిలు రావాల్సి ఉంది. రేషన్ షాపుల అద్దె, బియ్యం దిగుబడి, గుమస్తా ఖర్చులు భారంగా మారాయని రేషన్ డీలర్లు వాపోతున్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్‌లో డీలర్లకు ఇచ్చిన హామీలు..**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల తమ ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన విధంగా రేషన్ డీలర్లకు రూ.5వేలు గౌరవవేతనం, కమీషన్ పెంపును వెంటు ప్రకటించాలి. 5 నెలల కేంద్ర కమీషన్ డబ్బులు వెంటనే విడుదల చేసి రాష్ట్ర కమీషన్, కేంద్ర కమీషన్ అని వేరు వేరుగా కాకుండా ఒకే కమీషన్‌గా చెల్లించాలి.

**రేషన్ డీలర్ల విజ్ఞప్తులు..**

రేషన్ షాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలి. దుమ్ము, దూళితో తరుచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలి. బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలి. రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30వేలు చెల్లిం చాలి. గత 10ఏండ్లుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి. గోదాముల నుంచి భారీ ఆన్లైన్ వెయింగ్ కాంటాల ద్వారా లారీని తూకం వేసి రేషన్ షాపులకు సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగణంలో శాశ్వత ప్రతిపదికన వేబ్రిడ్జిలు ఏర్పాటు చేయలి. పోర్టబిలిటీ సిస్టం వచ్చినందు న రేషన్ కార్డుల బైఫర్గేషన్ విధానాన్ని నిలుపుదల చేసి, కొత్త షాపుల ఏర్పాటు రద్దు చేయాలి. అత్యవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో 800 కార్డులు, పట్టణ ప్రాంతాల్లో 1200 కార్డులకు పైబడి ఉన్న రేషన్ షాపులను మాత్రమే బైఫర్గేషన్ చేయాలి. కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి. ప్రతి రెండేళ్లకు ఒకసారి చేపట్టే మా ఆథరైజేష న్ రెనివల్స్ను ఎలాంటి రెనివల్స్ లేకుండా శాశ్వత ప్రాతిపదికన కొనసా గించాలి. గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు చేర్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున, తరుగుదల క్రింద 2శాతం బియ్యం కోటాను అదనంగా అందించాలి. రేషన్ దుకాణాల అద్దెను ప్రభుత్వమే భరించాలి. గుమస్తా భత్యం, కరెంటు బిల్లులు, ఇంటర్నెట్ చార్జీలు, దిగుమతి హమాలీ చెల్లింపులు ప్రభుత్వమే చెల్లించాలి. ఏ నెల కమీషన్ను ఆ నెలలోనే ఇవ్వాలి. (2,3 నెలలుగా కమీషన్ రావాలి. కాని రావడం లేదు). హైదరాబాద్ నగరంలో ఖిరేషన్ భవన్ఖి నిర్మాణానికి 1000 చ.గ.ల స్థలం కేటాయించాలి. రేషన్ డీలర్లలో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతులను కల్పించి వారి సేవలను వినియోగించుకోవాలి.



రేషన్ అందిస్తున్న డీలర్

**కమీషన్ కోసం ఎదురు చూస్తున్నాం..**

ప్రతినెలా క్రమం తప్పకుండా కమిషన్ ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ నిరాశతో ఉన్నాం. ఆరు నెలల కమిషన్ బకాయిలు వెంటనే ఖాతాలలో జమ చేయాలి. ఇవ్వకపోతే దుకాణాలను బంద్ చేసి బియ్యం పంపిణీ నిలుపుదల చేస్తాం.



**ఎస్ చంద్రశేఖర్, నారాయణపేట్ జిల్లా అధ్యక్షుడు**

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : డీఎస్పీ

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులకు ఆదేశాలు**

**నారాయణ పేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా నేడు పేట డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముగ్గురు అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. డీఎస్పీ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు త్వరితగతిన న్యాయంజరిగేలా చూడాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి వినతులను స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం ద్వారా బాధితులకు న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఫిర్యాదులు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్ లేదా పై అధికారులు వద్దకు వచ్చేటప్పుడు మధ్యవర్తులపై ఆధారపడకుండా బాధితులు నేరుగా తమ సమస్యలను తెలియజేయాలి అని డీఎస్పీ సూచించారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న డీఎస్పీ

# జాతీయ మహాసభల్లో పాల్గొన్న పేట తపస్ బృందం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అనుబంధ జాతీయ ఉపాధ్యాయ సంఘం ఏబిఆర్ఎస్ఎం జాతీయ మహాసభలు 5,6,7 తేదీలల్లో రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో కొనసాగుతున్నాయి. ఇట్టి మహాసభలకు నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, మక్తల్ మండల అధ్యక్షుడు రవీందర్‌తో బాటు పలువురు హాజరయ్యారు. ఇట్టి సభలో నూతన జాతీయ విద్యా విధానం, ఉత్తమ ఉపాధ్యాయుడు, విలువలతో కూడిన విద్య, పాఠశాలల వికాసము అనే అంశాలపై చర్చించగా దేశంలోని ప్రతి బడులలో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, అన్నీ రకాల మౌలిక సౌకర్యాలు కల్పించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తీర్మానం చేశారు.



జాతీయ మహాసభల్లో పాల్గొన్న తపస్ బృందం

# ఘనంగా తకీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న తకీ బాబా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఖావాలి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తి గత పిఏ చిట్టెం మాధవ్ రెడ్డి దర్గా ఉత్సవాల్లో పాల్గొని వారి తరపున చాదర్, గలీఫె పూలు సమర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి సయ్యద్ గయసుద్దీన్ ఖాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులను, ఎమ్మెల్యే పిఏ చిట్టెం మాధవ్‌రెడ్డిలను ప్రత్యేకంగా పూల దండ, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, జి. సుధాకర్, గందే చంద్రకాంత్, అమీరుద్దీన్ అడ్వకేట్, మహిమూద్ ఖురేషి, సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మారుతీ, రహమాన్ చాంద్, హసనుద్దీన్, మాజీద్ పాషా హైమద్ లాటి తదితరులు పాల్గొన్నారు.



ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్**

**నారాయణ పేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :** నారాయణపేట తెలంగాణ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను విడుదల చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధాప్య పెన్షన్‌ను రూ.4,000కు పెంచాలని ఎక్స్ గ్రేషియాను రూ.10 లక్షలుగా మంజూరు చేయాలని ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియా కేసులకు నిధులు విడుదల చేయడంతో పాటు ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి నీటి వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి గౌడ గీత కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలని మహేష్ గౌడ్ కోరారు.

# అసమానతలము సరిచేయాలి

**టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.రమేష్**

**అలంపూర్ అక్టోబర్ 6, ప్రభాతవార్త:** సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించలని టీఎస్‌యూటీఎఫ్, జోగులాంబ గద్వాల అధ్యక్షులు డి.రమేష్ అన్నారు. గత సంవత్సరం నవంబర్లో సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఎన్యుమరేటర్లు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలన్నారు. అదేవిధంగా ఎన్నికలలో జూనియర్లు పిఓలుగా, సీనియర్లకు ఓపివోలుగ, విధులు కేటాయించారని ఈ అసమానతలు సరిచేయాలని ఎంపీడీవో కి వినతిపత్రం సమర్పించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అలంపూర్ మండల అధ్యక్షుడు రాముడు, ప్రధాన కార్యదర్శి జి బయన్న, కోశాధికారి కే రాజకుమార్ అదేవిధంగా సీనియర్ నాయకులు వెంకట్ రాముడు వెంకటస్వామి, మధునాయుడు, వెంకట్ రాములు మరియు కార్యకర్తలు, అదేవిధంగా పిఆర్‌టియు నాయకులు వెంకట నాయుడు వీరేశప్ప పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**

**దామరగిద్ద, అక్టోబరు 6 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో మండల ఉపాధ్యక్షుడు కావలి వెంకటప్ప ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు సత్యాయాదవ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీపీ గెలుపే ధ్యేయంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. మాజీ ఎంపీటీసి అంజిలప్ప మాట్లాడుతూ ప్రతి వార్డు, గ్రామంలో ఎంపీటీసీలు గా పోటీ చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ నభి, జిల్లా కారదర్శి గోపాల్ రావు, అధికార ప్రతినిధి వెంకటయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు, వివిధ గ్రామ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

# యూత్ కాంగ్రెస్ సభ్యులు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బాలానగర్, అక్టోబరు 6 ప్రభాతవార్త :** బాలానగర్ మండల స్థానిక సంస్థ ఎన్నికలపై అధికార పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించ`డానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనాథ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను విజయపథంలో నడిపించేందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన దృశ్యం

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి**

**బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల టౌన్ , అక్టోబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలలో బిఆర్‌యస్ పార్టీ సత్తా చాటాలని నియోజక వర్గ బిఆర్ యస్ పార్టీ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు అన్నారు. సోమవారం గద్వాల నియోజకవర్గంలోని కె.టీ.దొడ్డి మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి నిర్వహించగా ఈ సమావేశానికి హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగర వెయ్యాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని, ప్రతి కార్యకర్త ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకొని బిఆర్ యస్ అభ్యర్థులను గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ నిర్ణయించిన ఎంపీటీసీలను, జెడ్పీటీసీలను గెలిపించి కెసిఆర్, కేటీఆర్ లకు బహుమతిగా ఇవ్వాలన్నారు. అనంతరం మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కొంతమంది బిఆర్‌యస్‌పార్టీలో చేరగా బాసు హనుమంతు గులాబీకండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో చక్రధర్ రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, జి.రాఘవేంద్రరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అల్లపాడు ప్రతాప్, మోనేష్, డి.శేఖర్ నాయుడు, చక్రిదర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మహదేవప్ప, సుభాష్ రంగారెడ్డి, గోవిందు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాసు హనుమంతు నాయుడు

# ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు ఫిర్యాదు

**బాలానగర్, అక్టోబరు 6 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామపంచాయతీ శివారులో ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్‌కి సంబంధించిన ఆర్చిని ఏర్పాటు చేసిన ఓప్రైవేటు వెంచర్ యజమానిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. స్థానిక రెవిన్యూ అధికారులు వెంచర్ యాజమాన్యంతో కుమ్మక్కై, ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న ఏం మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వభూమిని కాపాడకుండా వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వభూమిలో ఆర్చి నిర్మాణానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కబ్జాకు గురైన భూమి మార్కెట్ విలువ ఒక ఎకరం రూ. 4కోట్ల వరకు ఉంటుందని, విలువైన ప్రభుత్వ భూమిని కాపాడడంలో విఫలమైన స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012వ సంవత్సరంలో హైదరాబాదు నగరానికి 70 కిలోమీటర్ల పరిధిలో జాతీయ రహదారులకు, రాష్ట్ర రహదారులకు ఇరువైపులా 5 కిలోమీటర్ల పరిధిలో ప్రభుత్వ భూములు ఎవరికి అసైన్మెంట్ చేయరాదన్న జీవోను జారీ చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయాన్ని స్థానిక రెవిన్యూ అధికారులు విస్మరించి వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. ఇదే విషయమై జూన్ నెలలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కరించబడలేదని, అందుకే మరల ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, వెంచర్ ముడా అనుమతులు రద్దు చేయాలని ఆయన కోరారు.



కలెక్టరుకు ఫిర్యాదు చేసిన కాపీ

# కులం సర్టిఫికెట్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :** స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దొంగ సర్టిఫికెట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల విషయంలో సమగ్ర విచారణ జరిపి ఎన్నికలను, అర్హులైన నిజమైన ఎస్సీ, ఎస్టీ బీసీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘు వీర్ యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలు సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ కొరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడిందన్నారు. కొందరు క్రిస్టియన్, కన్వర్టెడ్ క్రిస్టియన్స్, కన్వర్టెడ్ ముస్లింలు మరికొందరు ఎస్సీలుగా, బీసీలుగా చెప్పుకుంటూ వాటిని ఆచరిస్తున్నట్లు దొంగ సర్టిఫికెట్లు తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు నాయకులు కొందరు వత్తాసు పలికి వారిని తమ తమ అభ్యర్థులుగా ప్రకటింపజేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మతం మారి హిందూమతాన్ని విడిచిపెట్టి క్రిష్టియన్లుగా చెప్పుకుంటూ ప్రతి ఆదివారం చర్చిలకు పోయి క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్న కొందరు ఎన్నికల కొరకు తమను తాము హరిజన, మాల, మాదిగ లుగా ఇంకా హిందూ మతంలోనే ఉన్నట్లు తమకు ఎస్సీ సర్టిఫికెట్లు ఉన్నట్టు సర్టిఫికెట్లను ఎన్నికలలో ఎన్నికల అధికారుల ముందుకు తీసుకొని వచ్చి నామినేషన్ వేసే ప్రయత్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా హిందూ మతం మారిన హరిజన, గిరిజనులను ఎస్సీలుగా ఎస్టీలుగా బీసీలుగా గుర్తించరాదని స్పష్టమైన తీర్పులు ఇచ్చి ఉన్నారు అన్నారు. ఇలా మతం మారిన హరిజన గిరిజనుల నుండి నిజమైన ఎస్సీ, ఎస్టీ బీసీలకు అన్యాయము కలిగే ప్రమాదం ఉన్నది. కావున నిజమైన హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే రిటర్నింగ్ అధికారులకు స్థానిక ఎన్నికల దృష్ట్యా వారి నిజమైన సర్టిఫికెట్లను స్పష్టంగా గ్రౌండ్ ఎంక్వయిరీ చేసి నిజమైన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు న్యాయం జరిగే విధంగా చుడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలు ఎన్నికలను న్యాయబద్ధంగా అర్హులైన అభ్యర్థులను ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా ఎన్నికల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

# ప్రజల పక్షాన పోరాడే సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి పిలుపు**

**దామరగిద్ద, అక్టోబరు 6 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శివకుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, గోపాల్ హాజరై మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న ఎంపీటీసీ జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం ఎర్ర జెండాకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక స్థానాలను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందెందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, నాయకులు మహేష్ కుమార్ గౌడ్, జోషి, రామకృష్ణ, శివకుమార్, మహమూద్ అలీ, లాలప్ప, మోహన్, హన్మంతు, నర్సిహులు, అరుణ్, బాలరాజ్, మొగులప్ప, శ్రీనివాస్, నర్సప్ప, మహేష్, కనకప్ప, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి

# జడ్చర్లలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



ఓబీసీ మండల అధ్యక్షుడిగా కుమార్ యాదవ్‌ను ప్రకటిస్తున్న దృశ్యం

**జడ్చర్ల అక్టోబర్6, ప్రభాతవార్త:** జడ్చర్ల మండలంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మండల బీజేపీ అధ్యక్షుడు యాట రామకృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్చర్లలో బీజేపీ కార్యాలయం వద్ద ఓబీసీ మండల అధ్యక్షుడిగా కుమార్ యాదవ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈప్రకటన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ సామల నరసింహులుగారు, అధికార ప్రతినిధి ఎడ్లబాలవర్ధన్‌గౌడ్ గారు, జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు మహేందర్ నాయక్ , మండల మాజీ అధ్యక్షుడు రమేష్ జీ, జనరల్ సెక్రటరీ మల్లేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్ బీజేవైఎం మండల అధ్యక్షులు గణపతి గుప్తా జగదీశ్వర్ లింగం శ్రీశైలం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. మిగతా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి, మండల స్థాయిలో కార్యకర్తల మద్దతుతో ముందుకు సాగడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడింది.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్**

**కల్వకుర్తి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికూమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయాన్ని సోమవారం ఆకస్మి కంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికూమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా కార్యాలయానికి సంబంధిం చిన రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి పట్ల వారి వెంట వచ్చిన సహాయకుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. రోగులకు ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం, మందులు ఉచితంగా సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ బీమానాయక్, పిఓహెచ్ఓ లక్ష్మణ్ తదిత రులు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికూమార్



శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపిఓల కీలక పాత్ర

**ఊట్కూర్‌లో శిక్షణ కార్యక్రమం**

**ఊట్కూర్, అక్టోబరు6 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల పరిధిలో ప్రజా పరిషత్ సెకండ్ ఆర్డినరీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పిఓ, ఏపిఓలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈకార్యక్రమం ఊట్కూర్ జెడ్పీ హైస్కూల్‌లో జరిగింది. జిల్లా అదనపు ఎన్నికల అధికారి ధనుంజయ గౌడ్ శిక్షణ కార్యక్రమానికి హాజరై ఎన్నికల నిర్వహణ, బాధ్యతలపై మార్గదర్శక సూచనలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ పాఠశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అధికారులు సూచనలు చేశారు.

# దాడిని ఖండించిన టీఎస్ యుటిఎఫ్

**అలంపూర్ అక్టోబర్ 6, ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి ప్రయత్నాన్ని ఖండిస్తున్నామని, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ తరపున టీఎస్ యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు డి రమేష్ అన్నారు. కుల దురహంకారం, మత అసహనమూ నేడుదేశమంతటా రాజ్యమేలుతున్నాయి. అని తెలిపారు. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, న్యాయవ్యవస్థపట్ల ఏమాత్రం గౌరవంలేని అనాగరిక, అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయి. అని మండిపడ్డారు. వీటిని కట్టడిచేయాల్సి న పాలకులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారిని ప్రోత్సహిస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. సిజెఐపై దాడికి ప్రయత్నించిన అడ్వకేట్‌ను అరెస్టుచేసి కఠినంగాశిక్షించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధానకార్యదర్శి గోపాల్ డిమాండ్ చేస్తున్నారు.



చెత్తను శుభ్రం చేస్తున్న కమిషనర్

# చెత్తను తీయిస్తున్న మున్సిపల్ కమిషనర్

**అలంపూర్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :** అలంపూర్ మున్సిపాలిటీలోని అక్బర్‌పేట కాలనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనకాల ఉన్న నీటి ట్యాంక్ దగ్గర గత వారం రోజుల నుండి పేరుకు పైన చెత్త చెదారంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతుండడంతో సమాచారం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శంకర్ వెంటనే తన సిబ్బందితో నీటి ట్యాంకు దగ్గర పేరుకపోయిన చెత్తచెదారంను శుభ్రం చేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేశారు. ఆకాలానికి చెందిన ప్రజలు నీటి ట్యాంక్ దగ్గర చెత్తను పారివేయడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో కూడుకున్నదని ప్రజలు ఎవరు కూడా చెత్తాచెదారంను బయట ప్రాంతంలో వేయకుండా ఆయా కాలని లోకి వచ్చే చెత్తకుండి వాహనంలో చెత్తను వేయాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈయన వెంట మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ నారాయణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సామేలు తదితరులు ఉన్నారు.



అప్పాయిపల్లి పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ

# హాజరు శాతం మెరుగుపరచాలి

**లింగాల, అక్టోబరు6 ప్రభాతవార్త :** విద్యార్థులను పాఠశాలకు వచ్చేవిధంగా కృషి చేస్తూ హాజరు శాతాన్ని పెంచాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి యుపిఎస్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని పలు రకాల రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఎఫ్ ఎ2 మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని కోరారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలన్నారు. పిల్లల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిచి మీ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని కోరి హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరవింద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించిన దృశ్యం

# కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

**నారాయణ పేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :** నారాయణపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సీవీఆర్ భవన్‌లో జరిగింది. ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రాంపురం శివారెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్ స్థానాలకు పోటీ చేయాలనుకున్న ఆశావహులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయం కోసం అందరూ కృషి చేయాలని శివారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోట్ల రవీందర్ రెడ్డి మహమ్మద్ గౌస్, సలీం, శరణప్ప, పోశాల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పని చేద్దాం.. స్థానిక సంస్థల్లో సత్తా చాటుదాం!

■ ఏఎంసీ వైఎస్ చైర్మన్ జవాజి శేఖర్‌గౌడ్



ఎన్నికల సలహా కమిటీ సమావేశంలో పాల్గొన్న నాయకులు

**రాజాపూర్, అక్టోబరు6 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని స్థానిక ఎన్నికల ఎంపిటిసి ఆశావాహుల అభ్యర్థుల ఎంపికపై సోమవారం రాజాపూర్ ఎంపిటిసి సెగ్మెంట్లో రంగారెడ్డి గూడ ఎంపీటీసీ సెగ్మెంట్‌లో ఎన్నికల సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైఎస్ చైర్మన్ జవాజి శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరము కృషిచేసి సత్తా చాటాలని ఆయన కోరారు. 5 మెన్ కమిటీ సభ్యులు సేకరించిన ఎంపిటిసి అభ్యర్థుల పూర్తి వివరాలను డిసిసి, పిసిసికి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 మెన్ కమిటీ సభ్యులు జవాజి శేఖర్‌గౌడ్ ఎఎంసి వైస్ చైర్మన్, విస్లావత్ శ్రీనివాసులు నాయక్, ఆవులమంద లక్ష్మయ్య, మేకల శ్రీశైలం యాదవ్, రెడ్డి రెడ్డి రమేష్ రెడ్డి, సత్యనారాయణ, ఎఎంసి డైరెక్టర్ రమణ, ఎఎంసి డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఐవైసి అద్యక్షులు జెసిఎల్, కాంగ్రెస్ నాయకులు గోపీనాథ్‌నాయక్, మైపాల్‌రెడ్డి, బి.రమేష్ గ్రామఅధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరహరి, నజీర్ బేగ్, కృష్ణయ్య శ్యాం సుందర్ రెడ్డి, కుమార్, సంజీవ, నారాయణ, రేఖ్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, శివకుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవోల పాత్ర కీలకం

■ వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం



పివో, ఏపీఓలకు శిక్షణ శిబిరం నిర్వహించిన అధికారులు

**పెబ్బేరు, అక్టోబరు6 ప్రభాతవార్త:** ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో పిఓలు, ఏపిఓల పాత్ర కీలకమని వనపర్తి ఆర్డీవో సుబ్రమణ్యం అన్నారు. ఎంపీడీవో రోజా రెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూల్లో నిర్వహించిన త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలను తెలుసుకొని ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దారు మురళీగౌడ్, ఎంఈవో ఎస్.జయ రాములు, మాస్టర్ ట్రైనర్లు కే.చంద్రశేఖర్‌రెడ్డి, బి.రవికుమార్, డి.చిన్న రాములు, ఎల్లస్వామి, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్‌గౌడ్

**ఊట్కూర్, అక్టోబరు6 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారంఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు చెమటోడ్చి సంపాదించేవర్గం కాబట్టి వారికి తగినరక్షణ, ప్రోత్సాహంప్రభుత్వం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కల్లు గీత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్‌నెలకు రూ.4,000, ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలు, ప్రతిగీత కార్మికుడికి మోటార్ సైకిల్ మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా కల్లు గీత కార్మికులకు తక్షణమే "కాటమయ్య రక్షణ కవచాలు" విడుదల చేయాలని సూచించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నఎక్స్‌గ్రేషియా నిధులనువిడుదల చేయడంతో పాటు ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించి నీటి వసతి కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో "నీరా కేంద్రం" ఏర్పాటు చేసి, గౌడ గీత కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించాలని మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం

**మక్తల్ టౌన్, అక్టోబరు6 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. డిస్ట్రిక్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో దాదాపు 60 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన 30 మందిని పాలమూరు కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వేలాదిమంది కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం తో పాటు ఇతర అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెంసత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ళ పృథ్వీ రాజ్, సీనియర్ సభ్యులు డివి చారి, అంబాదాస్ రావు, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## యోగ యజ్ఞం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు

**మహబూబ్‌నగర్, అక్టోబరు6, ప్రభాతవార్త:** హైదరాబాద్ బీరంగూడలో యోగ యజ్ఞం అనే స్వచ్ఛంద సంస్థ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడెల్లి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాస్త్ర జ్ఞానం ఆధ్యాత్మిక సమన్వయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఇదే ఈ యోగా యజ్ఞం లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ శిక్షకులు శ్రీనిధి భాస్కర్ మాట్లాడుతూ యోగ యజ్ఞ అనే సంస్థ మహిళల ఆరోగ్యం ద్వారా కొత్త తరాలను తీర్చిదిద్దడానికి యోగయజ్ఞ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందారం నర్సింహగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అమీన్‌పూర్ ఆగారెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపీ ఆనంద్‌ఆనంత్‌రెడ్డి పటాన్‌చేరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, మాజీ సైనిక అధికారి పాల్గొన్నారు.

## జ్వరం వచ్చిందని వెళ్తే ప్రాణం పోయింది..

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఇక మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో హైదరాబాద్‌లో నిలోఫర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో బాలుడు మృతి చెందాడు. రాత్రిబాలుడి శవాన్ని కురవపల్లి గ్రామంలో ఇంటికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు ఉదయమే లింగంపేట గ్రామంలో ఇంటి వద్ద వైద్యం చేస్తున్న శశికిరణ్ ఇంటి వద్దకు ఆటోలో శవాన్ని తీసుకొచ్చి ఇంటి ముందర ఉంచి డాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఆయన ఇచ్చిన ఇంజెక్షన్ వికటించే తమ బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆర్ఎంపీ వైద్యుడు ఇంటి ముందు ఆందోళనకు దిగారు. వచ్చిరాని వైద్యంతో బాలుడి ప్రాణాన్ని బలిగొన్న ఆర్ఎంపీ తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి ఆర్.ఎం.పి డాక్టర్లను వైద్యం చేయకుండా నిలువరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కాగా బాలుడు వరుణ్ తేజ్ కొడుకుల్ ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## ఫైనాన్స్ ఏజెంట్ల బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)



మృతుడి ఇంటిపై ఫైనాన్షియర్ ఏజెంట్లు రాసిన రాతలు

చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ రెడ్ ఇంకుతో రాసి వెళ్లడంతో ఇంటి దగ్గర ఒంటరిగా ఉంటున్న విష్ణు తీవ్ర భయాందోళనలకు, మానసికాందోళనకు, మనస్థాపానికిలోనై, లోలోనే కుమిలిపోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన సంపంగి వెంకటేష్ అతని ఇంటికి వెళ్లగా మృతుడు శివకుమార్ ఇంట్లో ఉరి వేసుకొని కనిపించాడు. దాంతో ఈ విషయమై వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించాడు. ఆయన తల్లికి అన్నకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా ఇంటికి వచ్చి కుమారుడి మృత దేహాన్ని చూసిన పద్మమ్మ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఎం. విక్రమ్ తెలిపారు.

# కార్మిక చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్



సమావేశంలో పాల్గొన్న మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్

**వనపర్తి, అక్టోబరు 6 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలు యాజమాన్యాల కుట్రలలో నిర్వీర్యం కాకుండా పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య సెక్యూరిటీ కార్మికుల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ పాలకుల ఉదాసీన వైఖరి ఫలితంగా 2012 సంవత్సరం నుంచి నేటి వరకు కనీస వేతన జీవో 68, 43లు సవరణకు నోచుకోలేదని దీనితో కార్మికులు తీవ్రమైన ఆర్థిక శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు దోపిడి యాజమాన్యాలకు ఏజెన్సీ కాంట్రాక్టర్ల కుట్రలకు కఠినమైన కార్మిక చట్టాలు ఉన్న వాటి ఫలితాలు మాత్రం కార్మిక వర్గానికి అందని ద్రాక్షలా మారుతున్నాయని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు లేబర్ జీవో కాకుండా పిఆర్‌సి జీవో 60 అమలు చేయడం చేత కార్మికులకు 15,600 వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వ కాగితాల్లో అంకెలు చూపుతున్న దొడ్డి దారిన యాజమాన్యాల కనుకూలంగా సర్కులర్ జారీచేసి క్షేత్ర స్థాయిలోమాత్రం కార్మికులకు తీరనిఅన్యాయం చేశారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీల కాలపరిమితి ముగిసిందని ప్రస్తుత ప్రభుత్వమైన 26 వేల కనీస వేతనం నిర్ణయించి జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల బ్రాంచ్ యూనియన్ నేతలు ఎస్. వరుణ్, మన్నెమ్మ, చెన్నమ్మ, సుధాశోభ, శారద, లావణ్య, శివలీల, రాజేశ్వరి, నారమ్మ, బొజ్జమ్మ, దేవమ్మ, అంజనమ్మ, సుజాత, గోవిందమ్మ, ఇంద్రజ, జయలక్ష్మి, లత, పిరమ్మ, శ్రీదేవి, శ్రీగంగా, సైదాబేగం, పల్లవి, శేఖర్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్



మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్

**ఊట్కూర్, అక్టోబరు6 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు ఆ మోసాన్ని ఈసారి మరిచిపోరని అన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అనే పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కాగితాలపై మాత్రమే మిగిలిపోయాయని, వాటి అమలు లేక పోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదన్నారు. ప్రజల అభిప్రాయం ఇప్పుడు స్పష్టమైందని, అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరి దృష్టి బీఆర్ఎస్ వైపుకు మళ్లిందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు అందరూ కాంగ్రెస్ పాలనలో నిరాశకు గురయ్యారని, తప్పుడు నిర్ణయాలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ప్రజల తీర్పును తప్పించుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో అమలైన పథకాలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నాయని చెప్పారు. అభివృద్ధి పంథాలో ఊట్కూర్ మండలం ముందుకు సాగాలంటే, బీఆర్ఎస్ పార్టీనే మరోసారి గెలిపించాలని అరవింద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్‌నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు చింతన్ పల్లి ఆనంద్, కోరం శివరాజ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఒబేదుర్ రెహమాన్, వడ్ల మోనప్ప, వడ్లగంగాధర్‌చారి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు వ్యక్తం చేశారు.

## పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు పని చేయాలి

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**గండీడ్ అక్టోబర్6, ప్రభాతవార్త;** పార్టీకి కార్యకర్తలే మూలకంబాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు పని చేయాలని పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గండీడ్ మండల కేంద్రంలో గండీడ్, మహ్మదాబాద్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని, నాయకులు కార్యకర్తలను పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేసేలా ప్రోత్స హించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న విధానాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయవచ్చని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి ఇచ్చి నెరవేర్చనీ హామీలకు సంబంధించిన కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విడుదల చేశారు. రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక ఎన్నికల్లో ప్రజలతో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పించాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గండీడ్, మహ్మదాబాద్ మండలాల పార్టీ అధ్యక్షులు పెంటేనాయక్ ,బిక్షపతి, మాజీ జెడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బిజెపి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**ఇటిక్యాల అక్టోబర్6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకితీసుకువెళ్లి త్వరలో జరిగే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నికకు బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ప్రబారి నాయకులు కిషోర్. దేవదాస్. మధుసూదన్ గౌడ్. రాజగోపాల్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉమ్మడి మండల ఇటిక్యాల ఎర్రవల్లి మండలాలకు సంబంధించి ఆ పార్టీ మండలాల అధ్యక్షులు జగదీష్‌రెడ్డి. షేక్‌అబ్దుల్లా ఆధ్వర్యంలో ఎర్రవల్లి. ఉదండాపురం గ్రామాలలో బిజెపి పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిషోర్. దేవదాస్. మధుసూదన్ గౌడ్. రాజగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అలంపూర్ నియోజకవర్గంలో ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీని ప్రజలు ఆదరించి ఎక్కువ ఓట్లు వేశారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రజలకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రతి వస్తువుపై జీఎస్టీ ని తగ్గించడం జరిగిందని నిత్యవసర సరుకులపై జిఎస్టిని తగ్గించడం వల్ల పేద ప్రజలకు మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో జడ్పిటిసి. ఎంపిటిసి. స్థానాలలో బిజెపి పార్టీ అభ్యర్థులు పోటీ పడటం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలలో బిజెపి పార్టీ అభ్యర్థులు ఎంపీటీసీ. జడ్పిటిసిలుగా గెలుపొందడం ఖాయమన్నారు. పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు వారిని గెలిపించేందుకు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి. నాగముని. గజేంద్ర. శివరాంరెడ్డి. నరసింహ. మహేష్. నరేష్ రాజేష్. బీసన్న. మహేంద్ర. కిషోర్. గోవర్ధన్ రాజు. సంపత్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు మార్చాలని ఆర్డీఓకు వినతి



ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

**కల్వకుర్తి, అక్టోబర్6 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ గ్రామంలో బీసీలకు, ఎస్సీలకు అన్యాయం జరిగిందంటూ కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తర్నికల్ గ్రామ ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్ల విషయంలో తమ గ్రామానికి తీవ్రంగా అన్యాయం జరిగిందని, 2025 మొన్నటి వెలువడిన రిజర్వేషన్లలో సర్పంచు, వార్డుల రిజర్వేషన్లు పూర్తిగా బీసీలు ఉన్నచోట ఎస్సీ రిజర్వేషన్ ఇచ్చారని, బీసీలు ఉన్న చోట ఎస్సీలకు రిజర్వేషన్ కేటాయించారని తర్నికల్ గ్రామస్తులు తెలిపారు. తర్నికల్ గ్రామంలో అత్యధిక ఎస్సీ జనాభా గల గ్రామ పంచాయతీ అని, అలాంటి తర్నికల్ గ్రామానికి ఇప్పటివరకూ సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ రాలేదని, ఇలా ఉంటే సామాజిక న్యాయం జరగాలన్న బహుజనులు సర్పంచ్లు కావాలన్న రిజర్వేషన్లను మార్చి ఇవ్వాలని, ఎస్సీ వర్గాలకు తమ తర్నికల్ గ్రామంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఇప్పటికైనా తమ గ్రామం పైన ప్రత్యేక చొరవ చూపి రిజర్వేషన్లను మార్చి ఎస్సీ లకు, బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు గ్రామ ప్రజలు కోరారు. వినతి పత్రంఅందించిన వారిలో తాళ్ల సురేష్ గౌడ్, గోరటి శ్రీనివాసులు, వర్కాల దేవయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విభజనలో కోయిలకొండ మండల కేసు కొట్టివేత



సన్మానిస్తున్న గ్రామస్తులు

**మహబూబ్‌నగర్(కోయిలకొండ), అక్టోబరు6, ప్రభాతవార్త:** గతంలో నారాయణపేట జిల్లా ఏర్పడే సందర్భంలో కోయిలకొండ మండలాన్ని నారాయణపేట జిల్లాలో కలిపి గెజిట్ విడుదల చేయడం జరిగింది. ఇందుకు వ్యతిరేకంగా కోయిలకొండ మండల అఖిలపక్ష నాయకులందరూ 56 రోజులు ఉద్యమం చేయడంతో ఫలితంగా ఫిబ్రవరి 4,2019లో దామాయపల్లి గేటు వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో అప్పటి సిఐ పాండురంగారెడ్డికి గాయాలయ్యాయి. ఈసందర్భంగా పదిమంది అఖిలపక్ష నాయకులపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. కేసును ప్రముఖ న్యాయవాది వెంకటేష్ ఉద్యమకారుల వైపు వాదించడంతో ఆరు సంవత్సరాల ఆరు నెలల తర్వాత సరైన సాక్షులులేనందునా కేసును కొట్టివేశారు. ఈక్రమంలో వెంకట్రామారెడ్డి, యాదిరెడ్డి, ఆనంద్ రెడ్డి, కృష్ణ యాదవ్ , రామకృష్ణారెడ్డి, నరేందర్ జి ,బోటిక హనుమంతు సి వెంకటేశు, శ్రీనివాస్‌యాదవ్, కనకయ్యలను గార్లపాడు గేటు వద్ద సోమవారం సన్మానించారు. ఆ సందర్భంగా అఖిలపక్ష నాయకుల్లో ఉద్యమ జేఏసీ నాయకులు వెంకటరామరెడ్డి మాట్లాడుతూ తాము ఆరోజు శాంతియుతంగానే నిరసన కార్యక్రమం జరుపుతుండగా పోలీసుల లాఠీలలో ఒకలాఠీ సిఐ గారి తలకు తగలడంతోనే ఈ సందర్భంలోఎవరో రాయితో కొట్టారని ఉద్దేశపూర్వకంగా పదిమంది ఉద్యమకారులపై కేసు నమోదు చేశారని చెప్పారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

**వెల్దండ, అక్టోబర్6ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కొమ్ము మల్లేష్ గుండెపోటుతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ జయప్రకాష్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్‌లు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## మాజీ ఎమ్మెల్యే కొత్త కేశవులు ఘన నివాళి



కొత్త కేశవులు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**జడ్చర్ల, అక్టోబరు 6, ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణం ఎంపీడీవో ఆవరణలో సోమవారం మాజీ ఎమ్మెల్యే కొత్త కేశవులు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త కేశవులు స్మారక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొట్టమొదటిది మాజీ ఎమ్మెల్యే కొత్త కేశవులు చేసిన సేవలను మరవలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలోని జోహర్‌బాబు, చంద్రమోళి, గోనెలరాధాకృష్ణ, మేడిశెట్టి రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు నాయకులు జగన్ భీమ్ రాజ్ రాము ప్రముఖులుప్రజా నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పురప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## కోనేరులో పడి యువకుడు గల్లంతు

**జడ్చర్ల, అక్టోబరు6, ప్రభాతవార్త:** కోనూరులో ఓ యువకుడు గల్లంతైన ఘటన జడ్చర్లలో వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. జడ్చర్ల మున్సిపాలిటీలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన ప్రవీణ్(25) సోమవారం మధ్యాహ్నం కోనేరులో స్నానం చేయడానికి వెళ్లి కాలు జారి కోనేరులో పడి పోయాడు. గమనించిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ప్రత్యేక బృందానికి సమాచారం ఇవ్వడంతో యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా సాయంత్రం వరకు కూడా ఎలాంటి ఆచూకీ లభించలేదు.

## కరెంటు షాక్‌తో గేదె మృతి

**ఖిల్లాగణపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** కరెంట్ షాక్ తగిలి పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. బాధితుడు అధికారుల కథనం ప్రకారం. మండల పరిధిలోని మలికి మియాన్ పల్లి గ్రామానికి చెందిన పట్నం వెంకటయ్య అనే రైతు ఉదయం 9 గంటల ప్రాంతంలో తన గేదెలను మేపడానికి వదిలాడు. సోమవారం తెల్లవారుజామున భారీ వర్షం కురవడంతో ఊరకుంటలో భారీగా వర్షపు నీరు చేరింది. కుంటకు ఆనుకుని లోపల ఉన్న ట్రాన్స్ఫర్మర్కు గేదె తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది. విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే విద్యుత్ నిలిపివేశారు. క్లస్టర్ గ్రామ పరిపాలన అధికారి కృష్ణయ్యకు సమాచారం అందించి, ఇన్చార్జ్ పశు వైద్యాధికారిణి మాధవికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పంచనామాతో పాటు పోస్టుమార్టం నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదికలు అందజేసి దళిత రైతును ఆదుకోవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్మెన్ బాలరాజు గ్రామ రైతులు పాల్గొన్నారు. ఫోటో

## హైకోర్టు తీర్పుతో ఆలయ భూమి స్వాధీనం



హైకోర్టు తీర్పుతో ఆలయానికి సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకున్న దృశ్యం

**లింగాల, అక్టోబరు6 ప్రభాతవార్త:** హైకోర్టు తీర్పుతో కోమటికుంట శ్రీ ఆంజనేయస్వామి భూమిని సోమవారం దేవాదాయ శాఖ, పోలీస్ శాఖ సహకారంతో స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని కోమటికుంట గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 165 లోని 12.35 భూమి ఉండగా, అదే గ్రామానికి చెందిన కొంతమంది రైతులు కలిసి సర్వే నెంబర్ 165 లోని 12 ఎకరాల 35 గుంటల భూమిని అక్రమంగా కాబ్జా చేసుకొని గత కొంత కాలంగా వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటున్నారు. కాబ్జా చేసుకోవడమే కాకుండా ఆలయానికి ఏలాంటి రుసుం(కౌలు) చెల్లించకుండా వ్యవసాయం చేసుకోవడంతో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఐక్యతతోహైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పుతో, అచ్చంపేట ఆర్డీఓ 25.09.2025 రోజున ఆక్యుపెన్సీ రైట్ సర్టిఫికేట్ (ఓఆర్సీ) ఇవ్వడంతో సోమవారం అచ్చంపేట సిఐ నాగరాజు, ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ కోమటికుంట గ్రామానికి వెళ్ళి హైకోర్టు, ఆర్డీఓ ద్వారా వచ్చిన వివరాలను క్షుణ్ణంగా చదివి వినిపించారు. దీంతో కాబ్జా చేసుకున్న రైతులేస్వచ్ఛందంగా పోలంలోని తమకు సంబంధించిన సమాన్లు తీసుకోవడంతో శ్రీ ఆంజనేయస్వామి కమిటీ సభ్యులు కంచె ఏర్పాటు చేసుకున్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయలేని పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదు

● బిజెపి ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్

**కృష్ణ, అక్టోబరు 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని బిజెపి ఉమ్మడి మండలం ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్ అన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఆరుగ్యారెంటీల హామీలను నెరవేర్చకుండా స్థానిక ఎలక్షన్లకు సిద్ధమై ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నడి రోడ్డుపై నిలదీసి ప్రశ్నించాలన్నారు. ప్రతీ మహిళకు మహాలక్ష్మి పథకం కింద రూ. 2500ల ఆర్థిక సాయం, చేయూత పథకం కింద పెన్షన్ దారులకు రూ. 4000లు ఇస్తానని చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యువ వికాసం విద్యా భరోసా కార్డు కింద విద్యార్థుల 5లక్షల పరిమితితో విద్యార్థుల భరోసాకార్డు ఎటు పోయిందన్నారు. గత ప్రభుత్వంలో అమలవుతున్న పెన్షన్లు ప్రస్తుతం అమలవుతున్నాయని, తక్షణమే కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్‌లో ఏవైతే హామీలు ఇచ్చిందో వాటిని నెరవేర్చి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ తీసుకొస్తామన్నకాంగ్రెస్ మాట తప్పిందన్నారు. ఇచ్చిన6 గ్యారెంటీలను నెరవేర్చకపోతే స్థానికంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తుగా ఓడగొడతారన్నారు.

## ఏడుపాయలలో పల్లకీ సేవ...

**పాపన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవానీమాత సన్నిధిలో సోమవారం పౌర్ణమిని పురస్కరించుకొని పల్లకీసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవవిగ్రహానికి ప్రత్యేకపూజలు నిర్వహించి పల్లకీలో ఊరేగించారు. రాజగోపురం నుండి ప్రారంభమైన ఈ ఊరేగింపు శివాలయం మీదుగా కొనసాగి మళ్లీ రాజగోపురం చేరుకుంది. ఈ ఊరేగింపులో ఆలయసిబ్బంది సూర్యశ్రీనివాస్, ప్రతాపరెడ్డి, బ్రహ్మాచారి, నరసింహులు, నరేష్, బత్తిని రాజు, వరుణాచారితోపాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిగా శ్రీనివాస్‌రాజు

**పాపన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

పాపన్నపేట మండల వ్యవసాయాధికారిగా వి.శ్రీనివాస్ రాజు నియామకమయ్యారు. ఇంతవరకు ఇక్కడ డిప్యుటేషన్‌పై పనిచేసిన నాగమాధురి డిఎఓ కార్యాలయానికి వెళ్లారు. కాగా ఇంతవరకు ఖమ్మం జిల్లాలో పనిచేసిన శ్రీనివాస్‌రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి సమస్యలున్నా తమ కార్యాలయంలో సంప్రతించాలని సూచించారు.

## సిజెఐ పైన దాడి సిగ్గుమాలిన చర్య

**-దళిత ప్రజా సంఘాల నాయకులు**



మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

**గజ్వేల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

సిజెఐ పైన దాడి సిగ్గుమాలిన చర్యగా అభివర్ణిస్తున్నామని, దాడిచేసిన వ్యక్తిని వెంటనే బార్ కౌన్సిల్ డిస్మిస్ చేయడంతోపాటు అతన్ని అరెస్ట్ చేయాలని దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. సోమవారం గజ్వేల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న సుప్రీంకోర్టు సిజెఐ గవాయి కోర్టు కేసులో వాదనలు జరుగుతుండగా ఒక లాయరు సుప్రీంకోర్టు సిజెఐ పైకి తన షూ విసరడమనేది యావత్‌భారతదేశంపై దాడిగానే పరిగణించబడుతుందని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే కేంద్రప్రభుత్వం చర్యలుతీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల కుమార్, ప్రజాసంఘాల ఐకాస రాష్ట్రకార్యదర్శి చిప్పల యాదగిరి, అంబేద్కర్‌సంఘం సీనియర్ నాయకులు పోచయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాకు అనుమతిచ్చి రైతులను అరెస్ట్ చేస్తారా

**-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య**



పోలీసుల అదుపులో ఉన్న రైతులు

**గజ్వేల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునివ్వగా, ప్రభుత్వం ధర్నాకు అనుమతిచ్చి రైతులను ముందస్తుగా అరెస్ట్‌చేయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వర్గల్‌మండలం సామలపల్లిలో భూములు కోల్పోతున్న రైతులను ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్‌చేశారని, రైతులను ధర్నాకు వెళ్ళకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని పెద్దలకోసమే నెహ్రూ ఔటర్‌రింగ్‌రోడ్డు నుండి 50 కిలోమీటర్లు ఉండాల్సిన రీజినల్ రింగ్‌రోడ్డు 25 కిలోమీటర్లకు కుదించారని విమర్శించారు. పెద్దల కోసం పేదరైతులను రోడ్డున వేస్తున్నారని అన్నారు. రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేదా బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా నాలుగురెట్లు ధర నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం రైతులను బెదిరించి భూములు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజలనుండి తిరుగుబాటుతప్పదని, రైతులకు న్యాయం జరిగేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో జడ్పీ సీట్లు క్లీన్ స్వీప్

**-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపిదే గెలుపు**

**-బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని జిల్లా పరిషత్ సీట్లను క్లీన్‌స్వీప్ చేయడంతోపాటు అత్యధికంగా గ్రామపంచాయతీలను బిజెపి కైవసంచేసుకోనుందని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ డాక్టర్ అంజిరెడ్డి పేర్కొన్నారు. స్థానికసంస్థల ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం రామచంద్రాపురం పట్టణంలో ఉమ్మడి మెదక్‌జిల్లా బిజెపి ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎంపిక, పార్టీకార్యచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ నాయకులకు అంజిరెడ్డి పలుసూచనలు చేశారు. బూత్‌స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని నాయకులు, కార్యకర్తలకు బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ డాక్టర్ అంజిరెడ్డి సూచించారు.

## రసాయనశాస్త్రంలో వెంకన్న గుజ్జకు పిహెచ్‌డి

**పటాన్‌చెరు, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయనశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వెంకన్న గుజ్జ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ఈపరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శివకుమార్ సోమవారం ఈవిషయాన్ని వెల్లడించారు. డాక్టర్ వెంకన్నను అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్.రావు, డివివిఎస్‌ఆర్‌వర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, డాక్టర గౌసియాబేగం, పలువిభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# విశ్వవ్యాప్తంగా వాసవి క్లబ్ సేవలు

**-అంతర్జాతీయ ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రకాష్**



నూతన కార్యవర్గానికి ప్రమాణస్వీకారం చేయిస్తున్న వాసవిక్లబ్ అధికారులు

**నారాయణఖేడ్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

వాసవిక్లబ్ ద్వారా విశ్వవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వాసవిక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రకాష్, గవర్నర్ ఇరుకుల ప్రదీప్‌కుమార్‌లు అన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లో వాసవిక్లబ్ నూతన కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చేయించిన సందర్భంగా మాట్లాడుతూ 1961లో స్వాతంత్ర్య సమర యోధులు కల్వకుంట్ల చంద్రసేనగుప్త, ఒక క్లబ్‌లో సేవాకార్యక్రమాలు ప్రారంభించారని, ప్రస్తుతం అంతర్జాతీయస్థాయిలో 16 రాష్ట్రాలు, 8 దేశాల్లో ప్రతి సంవత్సరం రూ.20కోట్ల సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా వాసవిక్లబ్‌ద్వారా ఫిలోషిప్, లీడర్‌షిప్ లక్షణాలను పెంచడం జరుగుతుందని, సభ్యుల సంక్షేమానికికూడా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ నాయకులు బానురి ప్రకాష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునిగాల మాణిక్‌ప్రభు, క్యాబినెట్ సెక్రెటరీ వనం నరేందర్, రీజియన్ చైర్మన్ అల్లంకి వినయ్‌భాస్కర్, జోన్ చైర్మన్ బాల్రాజ్, పట్టణ అధ్యక్షులు దారం క్రిష్ణమూర్తి, అవోప జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, ఖేడ్ అధ్యక్షులు సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ కోటగిరి మల్లేశం, మాజీ డిప్యూటీ గవర్నర్లు భూషణం, నగేష్, మాజీ జోన్ చైర్మన్ సాయి సంగమేశ్వర్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోటగిరి సాయిబాబా, ప్రధానకార్యదర్శి అర్థం రమేష్, కోశాధికారి దారం మహేష్‌లచే గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి వాఖ్యాతగా లావణ్య వ్యవహరించారు.

## భారీ వర్షం-ఇళ్లలోకి చేరిన నీరు

**-అవస్థలు పడుతున్న ప్రజలు**



దామరగిద్దలో ఇళ్లలోకి చేరిన వరదనీరు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నాగల్‌గిద్దతోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో సోమవారం తెల్లవారుఝాము నుంచి ఉదయం 10గంటల వరకు భారీవర్షం కురిసింది. రైతులు సాగుచేసుకుంటున్న పంటలు నీట మునగడంతోపాటు రహదారులు నీటిమయమయ్యాయి. మండలపరిధిలోని దామరగిద్దలో రోడ్లపై నుంచి వరదనీరు ప్రవహించుకుంటూ గ్రామంలోని నివాసగృహాలకు చేరుకోవడంతో కుటుంబసభ్యులు పడరానిపాట్లుపడాల్సి వచ్చింది.

## మాజీ మంత్రిని కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్



హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన దుర్గాప్పగారి అశోక్‌గౌడ్

**నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును హైదరాబాద్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ని, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్యరావు సైతం అశోక్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు కృషి వల్ల నర్సాపూర్ మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్ల నిధులు వచ్చినందున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చంద్ర గౌడ్, హరికృష్ణ, రమణ గౌడ్, మల్లేష్ గౌడ్, సైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ పాటించాలి

**-శాఖమూరి యాదగిరి**

**నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ పాటించాలని హోలియో దాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 59 ఎస్సీ కులాల వారికున్న 15 శాతం నుంచి 18శాతం రిజర్వేషన్ పెంచాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణలను అమలు చేయాలని ఎ బి సి గ్రూపుల వారిగా సీట్లు కటాయించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో ఎస్సీ 59 ఉపకులాలకు రాజ్యాంగబద్ధంగా జనాభా లెక్కల ఆధారంగా ప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరించిందని గుర్తుచేశారు. అత్యంత వెనుకంజలో ఉన్న షెడ్యూల్ కులాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## ఇంటి నిర్మాణానికి చెట్ల నరికివేత..



చెట్లు నరికివేసిన దృశ్యం

**చిలిపిచెడ్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ టీచర్ ఇంటినిర్మాణానికి ప్రకృతివనంలో పెరుగుతున్న వృక్షాలను నరికివేసిన ఘటన చిలిపిచెడ్‌మండలంలోని బద్రియతండాలో వెలుగుచూసింది. గ్రామస్థులు తెలిపినవివరాల ప్రకారం.. మండలంలోని బద్రియతండాకు చెందిన పల్లె ప్రకృతివనంలో పెరుగుతున్న వృక్షాలను అక్కడే కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం టీచర్ తాను నివాసగృహాన్ని నిర్మించుకునేందుకు నరికివేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై అంగన్‌వాడీ టీచర్‌ను వివరణ కోరగా.. తాను ఇంటి నుంచి రావడానికి దూరంగా ఉందని ఇక్కడే ఇంటిని నిర్మించుకోవడానికి చెట్లను నరికి వేశామని చెప్పారు. కార్యదర్శి మాట్లాడుతూ.. వివరాలు తెలుసుకొని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటామన్నారు.

## బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని రోడ్డుపై నిరసన



జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

**చేర్యాల, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

రిక్వెస్ట్‌బస్‌స్టాప్ ఏర్పాటుచేయాలని పట్టణశివారులోని మొండిచింత, పడమటి గుంటూరుపల్లి కాలనీవాసులు జాతీయరహదారిపై నిరసన వ్యక్తంచేశారు. సోమవారం జనగామ, సిద్దిపేట జాతీయ రహదారిపై ఆయాగ్రామాల కాలనీవాసులు నిరసన వ్యక్తంచేయగా సిపియంపార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ, సిద్దిపేట జిల్లాలకు వెళ్ళేందుకు బస్‌స్టాప్ వరకు వెళ్ళాలంటే సుమారు కిలోమీటర్ దూరం నడవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈకాలనీల్లో సుమారు యాభైకిపైగా నివాసాలు ఉన్నాయని విద్యార్థులు, కాలనీవాసులు ఎప్పుడైనా ప్రయాణానికి రోడ్డెక్కితే ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఏర్పాటుచేయాలని వారు కోరుతున్నారు.

## జడ్పిటిసి రేసులో శోభవెంకటనర్సింహారెడ్డి




శోభ వెంకటనర్సింహారెడ్డి ఫోటో

**రాయపోల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల జడ్పిటిసి స్థానం రాజకీయ చర్చలకు కేంద్రంగా మారింది. ఈసారి ఈస్థానాన్ని జనరల్ మహిళగా రిజర్వేషన్ రావడంతో స్థానికంగా పోటీ వాతావారణం నెలకొంది. ఈనేపథ్యంలో రాయపోల్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, అంకిరెడ్డిపల్లి, వీరానగర్ గ్రామాల మాజీ సర్పంచ్ పల్పునూరి వెంకటనర్సింహారెడ్డి సతీమణి పల్పునూరి శోభ బిఆర్ఎస్‌పార్టీనుండి బరిలోనిలుస్తున్నట్లు వారు తెలిపారు.

## ఇబ్బందులు కల్గకుండా వైన్ షాపును కేటాయించాలి

**-ఉన్నతాధికారులకు నైబర్‌హుడ్ అసోసియేషన్ వినతి**

**రామచంద్రాపురం, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

నివాసప్రాంతాలు, విద్యాసంస్థల దగ్గర వైన్‌షాపులను నిరోధించాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ నైబర్‌హుడ్ అసోసియేసన్ బాధ్యులు అధికారులను కోరారు. 2026 జనవరి 1వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న కొత్త వైన్ షాపులను అధికారులు కేటాయించనున్నందున తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్(తేన) నివాసితుల ఆందోళనలను, అవసరమైన రక్షణలను కోరుతూ రాష్ట్ర ఎక్సైజ్‌మంత్రి, ఎక్సైజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సంగారెడ్డిజిల్లా కలెక్టర్‌లకు సోమవారం ఇమెయిల్, స్పీడ్‌పోస్టుల ద్వారా పంపారు. తెల్లాపూర్, ఉస్మాన్‌సాగర్ ప్రాంతాల్లో ఉన్న అవుట్‌లెట్‌ల వల్ల ట్రాఫిక్‌రద్దీ, ప్రమాదాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను పేర్కొంటూ పాఠశాలలు, నివాస ప్రాంతాలకు 500మీటర్ల లోపల వైన్‌షాపులకు అనుమతించవద్దని తేన బాధ్యులు అధికారులకు వినతిచేశారు. వైన్‌షాపులకు అనుమితి ఇచ్చేముందు సమీపనివాసితుల నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్‌లను పొందడం తప్పనిసరిగా చేయాలని అసోసియేషన్ బాధ్యులు ప్రభుత్వానికి సూచించారు. సమాజ భద్రతను కాపాడటానికి, శాంతిభద్రతలను కాపాడేందుకు నివాసితులు, మహిళలు, చిన్నారులకు శాంతియుత వాతావరణాన్ని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తేన బాధ్యులు గుర్తుచేశారు.

## సిపిఐ అగ్రనేతలను కలిసిన జిల్లా సిపిఐ కార్యదర్శి టిఎం కాలేఖ్



టిఎం కాలేఖ్‌ను అభినందిస్తున్న సిపిఐ జాతీయనాయకులు

**నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర సిపిఐ మహాసభలకు విచ్చేసిన సిపిఐ అగ్రనేతలను మెదక్ జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి టిఎం కాలేఖ్ కలిశారు. హైదరాబాదులోజరిగిన రాష్ట్ర నాల్గవ సిపిఐమహాసభల సందర్భంగా సిపిఐపార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ డి.రాజా, జాతీయ సిపిఐ పార్టీ అసిస్టెంట్ సెక్రటరీ డాక్టర్ నారాయణ, రాష్ట్ర సిపిఐ పార్టీ సెక్రటరీ కొత్తగూడెం ఎమ్మెల్యే కె.సాంబశివరావులను మెదక్ జిల్లా సిపిఐ పార్టీ సెక్రటరీ టిఎం కాలేఖ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమహాసభ ల సందర్భంగా సిపిఐ జిల్లా సెక్రటరీలుగా మూడు పర్యాయాలు మెదక్ జిల్లా సెక్రటరీగా పనిచేసిన టిఎం కాలేఖ్‌ను అభినందించి బొకేను అందించారు. ఈమేరకు మెదక్ జిల్లాలో సిపిఐ పార్టీని పటిష్టపరిచి బలోపేతంచేయాలని కాలేఖ్‌కు వారు సూచించారు.

## తుల్జాపూర్ పాదయాత్రీకులకు అన్నదానం

**-ఆరేళ్లుగా హద్నూర్ గ్రామస్థుల అన్నదానం**

**న్యాల్‌కల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన వరసిద్ధివినాయక కమిటీ బాధ్యులు గ్రామస్థుల సహకారంతో మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లోని శ్రీ తుల్జాభవానీమాత దర్శనానికి ఆయారాష్ట్రాల నుంచి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన భక్తులు అన్నదానం చేస్తూ వస్తున్నారు. ఈనెల 5,6,7వ తారీఖులలో పాదయాత్రికులకు అన్నదానం చేస్తున్నట్లు గ్రామభక్తులు పేర్కొన్నారు. గత ఆరేళ్లగా హద్నూర్ గ్రామస్థుల సహకారంతో తుల్జాపూర్ పాదయాత్రీకులకు అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాదయాత్రికులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నా, రాత్రికి భోజనవసతి కల్పిస్తున్నామన్నారు. పాదయాత్రీకులకు అన్నదానంచేయడం ఆనందంగా, సంతృప్తికరంగా ఉందని ఆలయకమిటీ బాధ్యులు పేర్కొన్నారు.

## నర్సాపూర్ బివిఆర్‌ఐటిలో ఇండియన్ బ్యాంకు శాఖ ప్రారంభం



ఇండియన్‌బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న ప్రనీష్‌కుమార్

**నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రనీష్‌కుమార్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కెవి విష్ణురాజు అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని బివిఆర్‌ఐటి కళాశాలలో కొత్త ఇండియన్‌బ్యాంకుశాఖను ఏర్పాటుచేసిన అనంతరం ఇండియన్ బ్యాంక్ నూతనకార్యాలయాన్ని ఫీల్డ్ జనరల్‌మేనేజర్ ప్రనీష్‌కుమార్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కెవి విష్ణురాజుల చేతులమీదుగా ప్రారంభించారు. అంతేగాక ఈబ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ పిఎస్ఎస్ సుధాకర్‌రావు, బ్యాంకు మేనేజర్ వై.వినయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్.సురేష్, ఎవో పర్యవేక్షణలో ఈకార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీవిష్ణు విద్యాసంస్థల వైస్‌చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా.సంజయ్‌దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ౖప్రసాద్, రాజశేఖర్ ఫైనాన్స్ జనరల్‌మేనేజర్, కృష్ణమోహన్, కాంతారావు, కళాశాలమేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్.సురేష్, ఎవోలు, కళాశాల వివిధవిభాగాధిపతులు, డీన్స్, ఫాకల్టీ పాల్గొన్నారు.

## త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం



కానుకుంటలో భగవద్గీత ప్రచారంచేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక హైదరాబాద్ కమిటీసభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానందయోగీశ్వరులు రచించినటువంటి త్రైతసిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో సోమవారం త్రైతసిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ, ప్రచార కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగినది. దశ అంటే పది అని, హరా అంటే నశింపజేయడం అని అర్థం ఐదుకర్మేంద్రియాలను, ఐదుజ్ఞానేంద్రియాలను యోగమార్గంలో నశింపజేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దసరాపండుగ అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంథాలలో వ్రాశారు అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక హైదరబాద్‌కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సిహెచ్ గిరి, నర్సింహచారి, కుమార్, జషిత్‌కుమార్ మధు, లక్ష్మి ౖ, నాగమణి, శారదా, సామ్రాట్, ధన్వంతరి గోపాల్, జ్యోత్స్న, నాయకులు నక్క వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడుతాం

**-రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు శ్రీనివాస్, రత్నాకర్**

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

జిల్లా ఆర్యవైశ్య మహాసభ ద్వారా పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థికసహకారం అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు అయిత రత్నాకర్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిరుపేదవిద్యార్థి పార్వతి చైతన్య ఉన్నతచదువుకు ఇబ్బంది పడుతుండడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకుల సమక్షంలో రూ.27500 ఆర్థికసహకారం అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సముద్రాల హరినాథ్, మాంకాల నవీన్‌కుమార్, పబ్బ మాధవి, అశోక్, మాంకాల నాగేష్, రావికంటి చంద్రశేఖర్, ఎన్‌సి రాజమౌళి, జగ్గయ్య, శేఖర్, నవీన్‌కుమార్, యాసాల వెంకట్‌లింగం, మాంకాల శ్రీనివాస్, మంచాల చిరంజీవులు, జిల్లా జగన్నాథం, మల్యాల రవీందర్, శ్రీనివాస్, కాసనగొట్టు సంతోష్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వెంకటయ్య, గంప కృష్ణమూర్తి, అర్వపల్లి హరికిరణ్‌లు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉచితనీటి సరఫరా

**-జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సుధీర్‌గౌడ్**

**నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలోని 2వవార్డులో ప్రజల నీటిసమస్యను పరిష్కరించడానికి ఉచిత నీటిసరఫరా సేవ ప్రారంభించినట్లు జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంతారం సుధీర్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా నర్సాపూర్ 2వవార్డులో ట్యాంక్‌లద్వారా ప్రజలకు ఉచిత నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని 2వవార్డులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రతి ఇంటికి నీరు సరఫరాచేసేలా ప్రత్యేకంగా ట్యాంకర్ ద్వారా సేవలు అందిస్తానని అన్నారు. ఈవార్డులో ఎవరికైనా నీటి అవసరం ఉన్నచో 2వవార్డ్ ఇంచార్జ్ మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంతారం సుధీర్‌గౌడ్‌కు ఫోన్‌నెంబర్‌లకు 7013347057. 9985969811 ఫోన్ చేయాలని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రం మందుబాబుల అడ్డా



అంగన్‌వాడీ కేంద్రంలో పగులగొట్టిన మద్యం సీసాలు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

మండల పరిధి ఖాజాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం మందుబాబులకు, ఆకతాయిలకు అడ్డాగా మారింది. అంగన్‌వాడీ కేంద్రంలో మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ, మద్యం సీసాలు పగులగొడుతున్నారు. పాఠశాలకు చిన్నపిల్లలు వస్తారని తెలిసినా కూడా ఇలా మద్యం సీసాలు పగులగొట్టడం పట్ల పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.